# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## దూరవిద్యాకేంద్రం

పబ్లిక్ గార్డెన్స్, హైదరాబాద్– 500 004

ఫోన్ : 040–23241923, website: www.teluguuniversity.ac.in


**అసైన్ మెంట్స్ కు సంబంధించి ఎం.ఎ. కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం మొదటి సంవత్సరం విద్యార్థులకు సూచనలు (2017-18)**

- ✓ ప్రతి అసైన్ మెంట్‌కు 20 మార్కులు కేటాయించబడినవి. ఐదు అసైన్మెంట్లకు కలిపి మొత్తం 100 మార్కులు.
- ✓ అసైన్మెంట్లు సమాధానాలు పాఠ్య సామగ్రి మరియు ఇతర సంబంధిత పుస్తకాలు, ఆర్టికల్స్ తదితర విషయపరిశీలన చేసి వివరంగా స్వదస్తూరితో రాసి పేపరు వారీగా విడివిడిగా సమర్పించవలెను. జిరాక్స్ ప్రతులు, డి.టి.పి. చేసిన ప్రింట్లు అంగీకరించబడవు.
- ✓ ప్రతి అసైన్మెంట్ పై అభ్యర్థి పేరు, రిజిస్ట్రేషన్ నెంబరు, పేపరు పేరు, కోర్సు, సంవత్సరం విధిగా పేర్కొనాలి.
- ✓ పూర్తిచేసిన అసైన్మెంట్స్ తేది:30.6.2018 సాయంకాలం5.00 లోపుగా డైరెక్టర్, దూరవిద్యా కేంద్రానికి సమర్పించాలి. గడువుతేది ముగిసినతరువాత అస్మైన్మెంట్లు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించ బడవు.
- ✓ అసైన్మెంట్లు సమర్పించనట్లయితే గైరుహాజరుగా పరిగణించబడుతుంది.
- ✓ అసైన్మెంట్లు సమర్పించేటప్పుడు ప్రతి అసైన్మెంటుకు బ్రౌన్ షీటు / స్పైరల్ బైండ్ / బౌండు చేయించి దాని మీద విద్యార్థి పేరు, హాల్ టికెట్ నెంబరు, అడ్మిషన్ నెంబర్లు రాసి పంపించవలసి ఉంటుంది.

### పేపర్ -1:: కమ్యూనికేషన్ సిద్ధాంతం, పరిచయం, పత్రికల చరిత్ర

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. మాస్ కమ్యునికేషన్ ను వివరించి దాని విశిష్ఠ లక్షణాలను చర్చించండి.

II. మీడియా ప్రేక్షకులంటే ఎవరు? వారిని వర్గీకరించవలసిన అవసరమేమిటో వివరించండి.

III. మీడియా, ప్రజాభిప్రాయానికి గల సంబంధాన్ని వివరించే ఏవైనా రెండు నమూనాలను వివరించండి.

IV. మీడియా ప్రపంచీకరణ అంటే ఏమిటో వివరించి దాని ప్రభావం భారత మీడియా వ్యవస్థ పై ఏ విధంగా ఉందో చర్చించండి.

V. తొలినాటి తెలుగు పత్రికలలో సామాజికాంశాలపై సామాన్యుని భాషలో చర్చ ఏ విధంగా జరిగిందో వివరించండి.

VI. వార్త సంస్థల ఆవిర్భావ వికాసాలను వివరించండి.

VII. నవకల్పికల వ్యాప్తి నమూనాను చర్చించండి.

VIII. మనదేశ మీడియా రంగాన్ని శాసిస్తున్న వర్గాలను పేర్కొని అవి వార్త రూపకల్పనను ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో చర్చించండి.

IX. ఏ కమ్యునికేషన్ నమూనా మానవ కమ్యూనికేషన్ ని ప్రతిబింబిస్తుందో వివరించండి.

X. మనదేశంలో వార్త సంస్థల చరిత్రలో ముఖ్య ఘట్టాలను పేర్కొనండి.

### పేపర్ -2 :: ఎడిటింగ్, మీడియా చట్టాలు

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. భారతరాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులనే పేర్కొంటూ పత్రికా స్వాతంత్ర్యానికి గల ప్రాముఖ్యతను వివరించండి.

II. పరువు నష్టం అంటే ఏమిటి? పత్రికా రచయితలు దానికి ఎలా బాధ్యులవుతారు వారికి లభించే రక్షణలేంటి?

III. 1955 సంవత్సరపు వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని జర్నలిస్టుల పాలిటి కల్పవృక్షం అనడాన్ని చట్టనిబంధనల దృష్ట్యా సమర్థించండి.

IV. ప్రెస్ కౌన్సిల్ నిర్మాణం, పనితీరు, విధుల గురించి తెలపండి.

V. ఎన్నికల్లో విజయం సాధించే దిశగా మాత్రమే కొన్ని పార్టీలు పత్రికలను నిర్వహిస్తోన్న తీరు సమర్థనీయమా? చర్చించండి.

VI. సంపాదక విభాగం వ్యవస్థను, వివిధ దశలలో పనిచేసే సిబ్బంది విధులు, బాధ్యతలను విశదీకరించండి.

VII. సామాజిక బాధ్యతా సూత్రాన్ని వివరించి, ఎడిటింగ్ లో దానికి గల స్థానాన్ని వివరించండి.

VIII. వార్తను అర్థవంతంగా తీర్చిదిద్దడానికి చేయవలసిన పని ఏమిటి?

IX. తెలుగు పత్రికల్లో శీర్షికకుండే ప్రాధాన్యాన్ని వివరించండి.

X. ఆఖరు కాపలదారు అని పిలవడం ఎంతవరకు సమంజసమో వివరించండి.

## పేపర్ -3 :: రిపోర్టింగ్, ఫీచర్, సంపాదకీయ రచన

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. వార్తను నిర్వచించడం కన్నా గుర్తించడమే సులభమని ఎందుకు అన్నారు.

II. వార్త ప్రాధాన్యాలు అంటే ఏమిటి? సోదాహరణంగా వివరించండి.

III. లీడ్ అంటే ఏమిటి? లీడ్ రకాలు వివరించండి.

IV. రిపోర్టింగ్ ఏయే సూత్రాలకు లోబడి వుండాలి.

V. రిపోర్టర్ కి ఆదర్శ ప్రాయ ప్రవర్తన ఎందుకవసరం?

VI. వార్త సేకరణలో పద్ధతులు, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించండి.

VII. వార్త ప్రతిక ఫీచర్ పేజిలో ప్రచురించడానికి ఎవరైనా సెలబ్రిటిని ఇంటర్వ్యూ చేయడానికి ఎలా సన్నదమవుతారో తెలపండి?

VIII. పత్రికా ప్రకటనలోని ముఖ్య విషయాలను ఎట్లా వెలికితీస్తారు?

IX. వార్తా ఆధారాలు రిపోర్టర్స్ కు ఎంత ముఖ్యమో వివరించండి?

X. పరిశోధనాత్మక రిపోర్టింగ్ అంటే ఏమిటి? పరిశోధనాత్మక వార్త రచనలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించండి.

## పేపర్ - 4 :: తెలుగు భాష, నిర్మాణం, శైలి

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. జాతీయభాష, అధికార భాష వివరించండి.

II. భాషకు సమాజానికి గల సంబంధాన్ని తెలపండి.

III. భాషకు, రాజకీయానికి గల సంబంధాన్ని తెలపండి.

IV. ప్రసారమాధ్యమాల భాషా లక్షణాలను వివరించండి.

V. తెలుగులో ప్రాంతీయ, సామాజిక మాండలికాలను వివరించండి.

VI. తెలుగులో పారిభాషిక పదకల్పనలోని తీరుతెన్నులను వివరించండి.

VII. తెలుగు పత్రికలలో వాక్య రీతులను విశ్లేషించండి.

VIII. అనువాదంలో పాత్రికేయులు ఎదుర్కొనే భాషా సమస్యలను వివరించండి.

IX. ఇంటర్నెట్ లో లభించే తెలుగు, ఇంగ్లీషు నిఘంటువులను వివరించండి.

X. కావ్యశైలి, వ్యవహార శైలి గురించి రాయండి.

## పేపర్ -5 :: రేడియో, టెలివిజన్, సినిమా

**గమనిక: కింద పేర్కొన్న ప్రశ్నలకు 300 పదాలు తగ్గకుండా సమాధానాలు రాయండి.**

I. భారతదేశంలో రెడియో ఆవిర్భావ వికాసాలను తెలపండి?

II. టెలివిజన్ పరిశ్రమలో మొదటి 15 సంవత్సరాలు చోటు చేసుకున్న పరిణామాలను వివరించండి.

III. భారతదేశ ప్రసార వ్యవస్థ నియంత్రణ స్వరూప స్వభావాలను విశదీకరించండి.

IV. వార్తల కవరేజిలో వాడే సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన అధునాతన మార్పుల గురించి చర్చించండి.

V. పబ్లిక్ ప్రసార వ్యవస్థను వివరించండి.

VI. పిల్లల కోసం (10–13 సం.లు) సైన్సు పై కదంబ కార్యక్రమం స్క్రిప్టు రాయండి.

VII. ప్రీ ప్రొడక్షన్ లో అతి ముఖ్యమైన కార్యకలాపాలు ఏవి?

VIII. టెలివిజన్ రచనలో పాటించవలసిన ముఖ్యమైన నియమాలను వివరించండి.

IX. సినిమా సమీక్షకు విమర్శకు గల తేడాలను ఉదాహరణలతో వివరించండి.

X. స్వాతంత్ర్యానంతర చిత్ర పరిశ్రమలో సంస్థాగతంగా వచ్చిన ప్రధానమైన మార్పులను చర్చించండి.

★★★